మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
గురువారం - 8 - మే - 2025 : పేజీలు 8

## ఆపరేషన్ సిందూర్ పట్ల స్పందన భారీ ర్యాలీ

సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి



మిగతా 2లో

## పుట్టపర్తి విమానాశ్రయంలో పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలి

- ఈనెల తొమ్మిదో తేదీన పుట్టపర్తి విమానాశ్రయానికి ముఖ్యమంత్రి రాక
- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



మిగతా 2లో

# మిగులు భూములు హాంఫట్

✦ బహిరంగ మార్కెట్లో ఎకరా రూ.10లక్షలు ✦ అన్నీ తాన్కె చూస్తున్న ఓ అధికారి ✦ నష్టపోతున్న భూబాధితులు ✦ కోట్ల విలువైన స్థలాలు కబ్జాదారుల పరం



*అనంతపురం రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో మిగులు భూములు ఎకరా రూ.10 లక్షలకు బహిరంగంగా అమ్మేసుకుంటున్నారు. దీంతో కోట్ల రూపాయల విలువైన భూములు కబ్జాదారుల పరమవుతున్నాయి. ఓ అధికారి అన్నీ తాన్కె చూస్తూ ఇప్పటికే వందల ఎకరాల మిగులు భూములు అనర్హుల పేరు మీద రెవెన్యూ రికార్డులలో పొందుపరిచినట్టు విశ్వసనీయ సమాచారం.అనంతపురం రూరల్ తహశీల్దార్ కార్యాలయ పరిధిలో విలువైన భూములపై కబ్జాదారుల కన్ను పడింది. ముఖ్యంగా జాతీయ రహదారి వెంబడి ఉన్న భూములకు భలే గిరాకీ ఉంది. అక్కడ ఒక ఎకరా కోట్ల రూపాయలు విలువ చేస్తాయి. ఈ నేపథ్యంలో చాలా భూములు మిగులుభూముల కింద ఉన్నాయి. వాటిపై కన్నేసిన కొందరు తహశీల్దార్ కార్యాలయంలోని ఓ అధికారితో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుని బహిరంగ మార్కెట్‌లో మిగులు భూములను ఇష్టానుసారంగా అమ్మేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.*



**అనంతపురం సిటీ ప్రతినిధి, మే 7, మనం న్యూస్ :** ఆ అధికారి మిగులు భూములుగా ఉన్న దాన్ని రెవెన్యూ రికార్డుల్లో వారి పేర్లు పొందుపరిచేందుకు ఒక ఎకరాకు రూ. 10లక్షపైనే బేరం చేసుకుంటున్నట్టు విశ్వసనీయ సమాచారం.కొన్ని సంవత్సరాలుగా రికార్డులు సరిగా లేని భూములను రెవెన్యూ అధికారులు మిగులు భూములుగా చూపారు. ఇందులో నాలుగు అంకెల ఖాతా నెంబరుతో ఉన్న మిగులు భూములను తహశీల్దార్ కార్యాలయంలోనే రికార్డులను పరిశీలించి

మిగతా 2లో

## "శ్రీ కాల భైరవ స్వామి విగ్రహ ప్రతిష్ఠ భూమిపూజలో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ దంపతులు"



**హిందూపురం మే 7 మనం న్యూస్ :** హిందూపురం పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న శ్రీ నంజుండేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో త్వరలో నిర్వహించనున్న శ్రీ కాల భైరవ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ వారి శ్రీమతి శ్యామల దేవి , కుమారుడు డా. అంబికా వీక్షిత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూజారులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సీఎం పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టండి

- అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) ద్వారా ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట భద్రత
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- సీఎం పర్యటించే ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలి
- జిల్లా ఎస్పీ పి.జగదీష్



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో పర్యటించే ప్రాంతాలలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) ద్వారా పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. ఈనెల 9న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉరవకొండ నియోజక వర్గంలోని వజ్రకరూరు మండలం ఛాయాపురంలో హంద్రీనీవా సుజల స్రవంతి ( హెచ్ఎన్ఎస్ఎస్) కాలువ వెడల్పు పనులను పరిశీలించేందుకు విచ్చేయనున్నారు. ఈనేపథ్యంలో బుధవారం ఛాయపురం గ్రామ పరిసరాలలో సీఎం పర్యటించే ప్రదేశాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ లు ఎస్.ఎస్.జి.అధికారులతో కలిసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి అన్ని భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కాన్వాయ్ కి సంబంధించిన రూట్ ను పరిశీలించారు. హెలిప్యాడ్, హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ వెడల్పు పనుల ప్రదేశాలు, సభా వేదిక ప్రదేశాన్ని, చుట్టూ ఉన్న ప్రాంతాన్ని, పార్కింగ్ స్థలాలు వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్, ఎస్పీలు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.

**అనంతపురం, మే 07 మనంన్యూస్ ప్రతినిధి :** హెలిప్యాడ్‌నువెంటనేసిద్ధం చేయాలని, మార్కింగ్ ఇవ్వాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అంబులెన్స్, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. హెలిప్యాడ్ వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించేందుకు అవసరమైన గదిని ఏర్పాటు చేయాలన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువలో గురువారం మధ్యాహ్నంలోగా పనులన్నీ పూర్తి అయి సిద్ధంగా ఉండాలన్నారు. కాలువ వెడల్పు చేస్తే ఎలా ఉంటుంది, పనులు చేయకముందు ఎలా ఉంటుంది అనేది స్పష్టంగా తెలిసేలా పనులు చేయాలన్నారు. కాలువలో నీరు ఉండరాదని, చాలా వేగంగా పనులు పూర్తి చేయాలన్నారు. ప్రజా వేదిక వద్ద ఏర్పాట్లను పూర్తి చేయాలని, సభలోకి విఐపిలు, ప్రజలు వచ్చి వెళ్లేందుకు

మిగతా 2లో



## త్వరలో మీకు 'గాలి' గతే పడుతుంది..

- వై.ఎస్.జగన్‌పై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఫైర్..
- బీసీల అభ్యున్నతే లక్ష్యంగా చంద్రబాబు పాలన
- గతంలో ఎన్నడూ లేనంతగా నిధులు కేటాయింపు
- అసూయతో రగిలి పోతున్న జగన్
- తప్పుడు ప్రచారాలతో కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారు.
- కుట్టు శిక్షణ స్కీమ్ లో ఎటువంటి స్కామూ లేదు...రాష్ట్ర మంత్రి సవిత

మిగతా 2లో



**అనంతపురం. మే 07 మనం న్యూస్ బ్యూరో :** సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి జగన్ ఓర్వలేకపోతున్నారని, కళ్లల్లో నిప్పులు పోసుకుంటూ రాష్ట్రంపై, కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. జగన్ పాపాలు పండే రోజులు దగ్గరపడ్డాయన్నారు. త్వరలోనే గాలి జనార్ధన్ రెడ్డి గతే వై.ఎస్. జగన్ కు పడుతుందన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికిప్రారంభించిన కుట్టు శిక్షణ కార్యక్రమంపై తన పత్రికలో జగన్ తప్పుడు రాతలు రాయిస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ప్రజామోదం పొందిన కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం మానుకోకుంటే, ప్రజల ఛీత్కారానికి గురై ఉన్న 11 సీట్లు కూడా ఆయనకు దక్కవన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో

# పుట్టపర్తి విమానాశ్రయంలో పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలి

పుట్టపర్తి, మే 7మనం న్యూస్ : పుట్టపర్తి విమానాశ్రయం నందు పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి విమానాశ్రయం నందు ఈనెల తొమ్మిదవ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టపర్తి విమానాశ్రయం నుండి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ముందస్తు ఏర్పాట్లపై విమానాశ్రమ నందు సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్పలు సూచనలు చేశారు. విమానాశ్రయాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి పొరబాట్లు జరగకుండా జాగ్రత్తగా మీ విధులు నిర్వర్తించాలని తెలిపారు, ముఖ్యంగా పోలీస్ శాఖ, ఆర్ అండ్ బి, హెల్త్, అగ్నిమాపక శాఖ, అంబులెన్సులు సిద్ధంగా ఉండాలని తెలిపారు, తొమ్మిదో తేదీ విజయవాడ విమానాశ్రయం నుండి బయలుదేరి ఉదయం పుట్టపర్తి విమానాశ్రయానికి 10.50 నిమిషాలకు చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో ఉరవకొండ నియోజకవర్గం బయలుదేరి వెళ్తారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రత్న, ఆర్డీవో సువర్ణ, పుట్టపర్తి విమానాశ్రయఅధికారిలక్ష్మీనారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టండి

అవసరమైన దారులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజావేదిక వద్ద కంప చెట్లను తొలగించాలన్నారు. హెలిప్యాడ్, సభా వేదిక, తదితర ప్రాంతాలో ఏఎస్ఎల్(అడ్వాన్సుడ్ సెక్యూరిటీ లైయిజన్) నిర్వహించి అధికారులు చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లు, భద్రతా చర్యలపై దిశా నిర్దేశం చేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, సిఎంఓ కార్యాలయం అధికారులు దినేష్, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ అధికారులు (ఐ.ఎస్.డబ్ల్యూ.ఓ), ఏఎస్పి రమణమూర్తి, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, గుంతకల్ ఆర్డీవో శ్రీనివాసరెడ్డి, కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, మార్కెటింగ్ ఏ.డి. సత్యనారాయణ చౌదరి, సర్వే ఏడి రూప్ల నాయక్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మిగులు భూములు హాంఫట్

అర్హుల పేర్లను రికార్డులలో ఎక్కిస్తారు. నాలుగు అంకెలపైన ఉన్న ఖాతా నెంబరు మిగులు భూములను తహశీల్దార్ కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం నుంచి డిఆర్వో ఛాంబరు నుంచి జాయింట్ కలెక్టరు వరకు వెళ్తుంది. అక్కడి వరకు వెళ్లాలంటే తహశీల్దార్ కార్యాలయం నుంచి ఇచ్చే రిపోర్టు కీలకమైనది. ఇదే అదునుగా భావించిన అనంతపురం రూరల్ తహశీల్దార్ కార్యాలయంలోని అధికారి మిగుల భూములను బేరం పెట్టాడు. బహిరంగంగానే ఎకరా భూమి రూ.10లక్షలకు పెట్టారు. ఈ మధ్యకాలంలో ఓ గ్రామానికి చెందిన 1.50 ఎకరా భూమిని మిగులు భూమిగా తీసవేయించేందుకు 13 లక్షల రూపాయలు ముడుపు తీసుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఆ అధికారి తన కింది స్థాయి సిబ్బందిని ఎవరినీ నమ్మకుండా అన్నీ తానే వ్యవహారం నడుపుతున్నట్టు తెలుస్తోంది. జాయింట్ కలెక్టరు ఛాంబరులో కొంత మంది అధికారులతో కుమ్మక్కై ఆర్డీవో కార్యాలయం నుంచి జాయింట్ కలెక్టరు కార్యాలయం వరకు కొంత మంది అధికారులకు ముడుపులు ఇచ్చి పనులు చకాచకా చేస్తున్నట్టు తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా డ్యాకుమెంట్లు ఉన్నా, సరిగా పత్రాలు లేకున్నా, రిపోర్టును తారు మారు చేసి ఉన్నతాధికారులకే బోల్తా కొట్టించి పనులను చక్కబెడుతున్నట్టు ఆరోపణలుఉన్నాయి.నిజంగాఅర్హులైన రైతులు, పేదలు మాత్రం సంవత్సరాల తరబడి కాళ్లు అరిగేలా అనంతపురం రూరల్ తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే నాథుడు లేరు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆపరేషన్ సిందూర్ పట్ల స్పందన భారీ ర్యాలీ

మడకశిర,మే 07,మనంన్యూస్: పాకిస్తాన్ తీవ్రవాద శిబిరాలపై భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పట్ల కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి స్పందించారు.తమ స్వగ్రామమైన నీలకంఠాపురంలో బుధవారం స్థానిక మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్,కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులతో కలసి భారీ ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా భారత సైనికుల సాహసం వర్ధిల్లాలి అంటూ వారికి సంఘీబావంగా నినాదాలు చేస్తూ పుర వీదులలో భారత్ మాతాకీ జై జై జై అంటూ ర్యాలీ నిర్వహించారు.అనంతరం నీలకంఠాపురం దేవస్థానములలో అర్చకులచే యాగశాలలో శత్రు నాశన హోమం జరిపించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాకిస్తాన్ తీవ్రవాద శిబిరాలపై భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరిట తలపెట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసిన ఆర్మీలకు రఘువీరారెడ్డి సెల్యూట్ చేసారు.భారత ఆర్మీకి మద్దతుగా నాయకులు,గ్రామ ప్రజలతో కలసి త్రివర్ణ పతాకం చేతబట్టి జై జవాన్,జై కిసాన్ అంటూ ర్యాలీ చేపట్టి భారత సైనికులకు మద్దతుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# బహుజన సంకల్ప సభ సభను విజయవంతం చేయండి

## బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ ఇన్చార్జ్ చిందనూరు

**రాయదుర్గం మే 7 మనం న్యూస్** : బహుజన సంకల్ప సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ ఇన్చార్జి చింద నూరు నాగరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన లను రాజ్యాధికారం కోసం ఏర్పడిన బహుజన సమాజ్ పార్టీ నేతృత్వంలో రాయదుర్గం పట్టణంలో ఈనెల 8వ తేదీన గురువారం నేషనల్ కన్వెన్షన్ హాల్ నందు బహుజన సంకల్ప సభ నిర్వహించనున్నట్లు రాష్ట్ర కార్యదర్శి చిందనూరు వెల్లడిం చారు.ఈ సంకల్పసభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కోఆర్డి నేటర్ డాక్టర్ పూర్ణచంద్రరావు, మాజీ డిజిపి,రాష్ట్ర అధ్యక్షులు బందల గౌతం కుమార్ హాజరుకా నున్నట్లు తెలిపారు.రాష్ట్ర కోఆర్డినేటర్ పడంజ్యోతి, మలికల్లు హాజరు అవుతున్నారు. కావున జిల్లా, నియోజకవర్గపు నాయకులు, కార్యదర్శులు, నియోజకవర్గ కమిటీ నాయకులు ప్రతి ఒక్కరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సభ ముఖ్య ఉద్దేశం బహుజన రాజ్యాధికారం కావాలని ఉద్దేశం, బహుజనలకు ఆ ముఖ్య ఉద్దేశం తోపాటు స్థానిక సమస్యలు కూడా చర్చించి పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామని అన్నారు.



# త్వరలో మీకు 'గాలి' గతే పడుతుంది..

మొదటిపేజీ తరువాయి...

బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజకీయ, సామాజిక గుర్తింపుతో పాటు ఆర్థికాభివృద్ధిని కల్పించడమే లక్ష్యంగా టీడీపీ ఆవిర్భవించిందన్నారు. అన్న ఎన్టీఆర్ నుంచి నేటి సీఎం చంద్రబాబు వరకు బీసీల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. లక్షా రెండు వేల మందికి పైగా మహిళలకు కుట్టు మిషన్ లు ఉచితంగా అందజేసి, నిష్ణాతులతో 360 గంటల పాటు ఉచిత శిక్షణ ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు.మూడు లక్షలకు పైగా మహిళలు ఉచిత కుట్టు శిక్షణకు దరఖాస్తు చేసుకున్నారని, వారిలో అర్హులైన లక్షా 2 వేల మందిని లబ్ధిదారులుగా ఎంపిక చేశామని తెలిపారు. మహిళలకు మంచి చేయడాన్ని జగన్ రెడ్డి తట్టుకోలేక పోతున్నారని ఆమె మండిపడ్డారు. ప్రస్తుతానికి రాష్ట్ర వ్యాప్తంగా 720 శిక్షణా కేంద్రాల్లో మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇస్తున్నామన్నారు. తమ కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలన్నీ విజయవంతమైతే, మహిళలంతా సీఎం చంద్రబాబుకు, టీడీపీకి అండగా ఉంటే రాజకీయంగా తాను సమాధి కావడం ఖాయమని భావించిన జగన్ రెడ్డి తప్పుడు ప్రచారానికి తెరతీశాడని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి అసూయతో కూటమి ప్రభుత్వంపై, ప్రభుత్వ పథకాలపైనా విమర్శలు చేస్తున్నారన్నారు.తన 5 ఏళ్ల పాలనలో మహిళలు, బీసీలు, ఎస్సీ, ఎస్టీలు, యువతను ఇలా అన్ని వర్గాల వారిని జగన్ మోసగించారన్నారు. శవాలు చూస్తే నవ్వుతాడని, అభివృద్ధిని చూస్తే ఏడుస్తున్నాడంటూ జగన్ తీరును మంత్రి సవిత ఎండగట్టారు. మహిళలు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలకు తమ కూటమి ప్రభుత్వం మంచి చేస్తుంటే జగన్ ఓర్వలేక పోతున్నారన్నారు. కుట్టు శిక్షణ స్కీమ్ లో ఎటువంటి స్కామ్ చోటుచేసుకోలేదన్నారు. పాదర్శకంగా టెండర్లు ఖరారు చేశామని మంత్రి స్పష్టం చేశారు. మహిళలకు కుట్టు శిక్షణా పథకంపై జగన్ గాని, అతడి పార్టీకి చెందిన మాజీ మంత్రులు చర్చకు రావాలని మంత్రి సవిత సవాల్ విసిరారు. పచ్చ కామెర్ల వాడికి లోకమంతా పచ్చగా అన్నట్లు... స్కామ్ లు చేసిన జగన్ రెడ్డికి అన్నీ స్కామ్ లుగా కనిపిస్తున్నాయని ఆమె ఎద్దేవా చేశారు. త్వరలో జగన్ కూ 'గాలి' గతే పడుతుంది.జగన్ పై ఇప్పటికే 11 సీబీఐ కేసులు, 9 ఈడీ కేసులున్నాయని మంత్రి సవిత తెలిపారు. రూ.43 వేల కోట్ల అక్రమాస్తులను జగన్ పోగేశారని దర్యాప్తు సంస్థలే నిగ్గు తేల్చాయన్నారు. గూగుల్ లో ఖైదీ నెం. 6093 కొడితే జగన్ అవినీతి చిట్టా బయట పడుతుందన్నారు. అధికారంలోకి రాకముందే ఈ అవినీతి సామ్రాట్ చేతివాటం చూపాడని, అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతిలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగాడని ఆమె విమర్శించారు. జగన్ అవినీతి పరుడని సీబీఐ, ఈడీలే కాదు, స్వయంగా ఆయన చెల్లి షర్మిల కూడా ఇదే మాట చెబుతోందన్నారు. మద్యం స్కామ్ లో వేల కోట్లు నొక్కేశారన్నారు. రేపో మాపో జగన్ పాపం కూడా పండడం ఖాయమని, గాలి జనార్ధన్ రెడ్డికి పట్టిన గతే వై.ఎస్. జగన్ కు పట్టడం తథ్యమని మంత్రి సవిత అన్నారు.అవినీతి ఊబిలో కూరుకుపోయన జగన్ రెడ్డికి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదన్నారు. ప్రజామోదం పొందిన కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారాలు మానుకోకుంటే, ఇప్పుడున్న 11 సీట్లు కూడా రానున్న ఎన్నికల్లో రావని మంత్రి సవిత స్పష్టంచేశారు.11 నెలల్లో బీసీల అభివృద్ధికి భారీగా నిధుల కేటాయింపు.11 నెలల కాలంలోనే బీసీల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలుచేసిందని, మరికొన్ని పథకాలు అమలు చేయనుందని మంత్రి సవిత తెలిపారు. బీసీల అభివృద్ధి కోసం ఏపీ చరిత్రలోనే ఎన్నడూ లేనంతగా కేటాయింపులు చేశామన్నారు. 2024-25 బడ్జెట్ లో 39,007 కోట్లు, 2025-26లో 48 వేల కోట్లు కేటాయిం చడం జరిగిందన్నారు. స్వయం ఉపాధి కోసం కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు అందజేస్తున్నా మన్నారు. బీసీ హాస్టళ్ల అభివృద్ధికి భారీ ఎత్తున నిధులు కేటాయించామన్నారు. బీసీలకు చట్ట సభల్లో ప్రాతినిథ్యం పెంచేలా సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారన్నారు. చట్టసభలలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చేశామన్నారు.బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటుతో పాటు స్థానిక సంస్థల్లో కూడా బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ శిక్షణ అందజేస్తున్నామన్నారు. బీసీ విద్యార్థుల విదేశీ విద్యకు అండగా నిలుస్తున్నామన్నారు. ఇలా అన్ని విధాలా బీసీలను అభివృద్ధి పథంలోకి తీసుకురాడానికి తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ మహిళల ఉచిత కుట్టు శిక్షణకు తీసుకున్న చర్యలను వివరించారు.

# ప్రతి పౌరుడూ దేశ భద్రతకు భాగస్వామి కావాలి

**మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు - భారత సైన్యం వీరతకు సెల్యూట్‌గా ధర్మవరంలో భారీ ర్యాలీ**



**ధర్మవరం మే 07 మనంన్యూస్ :** ధర్మవరం పట్టణంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా దేశ భద్రత కోసం భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్‌ను ప్రజలకు వివరించి, దేశభక్తి భావాలను ప్రోత్సహించారు. ఈ ర్యాలీ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, భారత సైన్యం సాహసోపేతంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటిందన్నారు.. ఈ విజయాన్ని ప్రజలతో పంచుకోవడం తమ బాధ్యతయని అన్నారు. అలాగే, దేశ భద్రత కోసం ప్రతి పౌరుడు మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, యువత, మహిళలు, వృద్ధులు సహా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ర్యాలీ సమయంలో జాతీయ జెండాలు పట్టుకుని జై హింద్, భారత్ మాతా కీ జై వంటి నినాదాలు చేశారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీ ప్రజల్లో దేశభక్తి భావాలను రేకెత్తించింది. ర్యాలీ ముగింపుసందర్భంగాహరీష్‌బాబుమాట్లాడుతూ,భారత సైన్యం సాహసోపేతంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటిందన్నారు.ఈ విజయాన్ని ప్రజలతో పంచుకోవడం తమ బాధ్యతయని అన్నారు. అలాగే, దేశ భద్రత కోసం ప్రతి పౌరుడు మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.ఈర్యాలీద్వారాధర్మవరంప్రజలుదేశ భద్రతపై తమ మద్దతు తెలిపారు. భవిష్యత్తులోకూడాఇలాంటికార్యక్రమాలునిర్వహించి ప్రజల్లో దేశభక్తి భావాలను పెంపొందించేందుకు బీజేపీ కృషి చేస్తుందని హరీష్ బాబు పేర్కొన్నారు.

# కొత్తగా బియ్యం కార్డు మంజూరు చేర్పులు మార్పులు కోసం దరఖాస్తు చేసుకోండి

**- తహసీల్దార్ లక్ష్మీనరసింహం**



**అమరాపురం,మే 07, మనంన్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బియ్యం కార్డులు మంజూరు,చేర్పులు మార్పుకోసం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆదేశాలమేరకు అర్హులైన బాధితులు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా అమరాపురం తహసీల్దార్ లక్ష్మనరసింహం తెలిపారు.బుధవారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ కొత్తగా బియ్యం కార్డు పొందడంతో పాటు,చేర్పులు,మార్పులు కోసం ఇదే నెల 7నుంచి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.7 అంశాలతో కూడిన సంబంధిత వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కొత్త బియ్యం కార్డు,బియ్యం కార్డులలో సభ్యులు జోడింపు, బియ్యం కార్డు విభజన,కార్డునుంచి సభ్యులు తొలగింపు,బియ్యం కార్డు సరేండర్,కార్డులో చిరునామా మార్పు,కార్డులో ఆధార్ కార్డు సీడింగ్ దిద్దుబాటు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.సదరు జిల్లా కలెక్టర్ ఆదేశాలను గ్రామ సచివాలయాలలో క్షేత్ర స్థాయి అధికారులు సమన్వయంతో సమర్థ వంతంగా అమలు చేయాలన్నారు.గ్రామ,వార్డు,సచివాల యల లో క్షేత్రస్థాయి అధికారులు పౌరులకు తమవంతు బాధ్యతగా సంపూర్ణ మద్దతు అందించాలన్నారు.ప్రతి సేవా యొక్క పేర్కొన్న ఎస్ ఎల్ ఏలలో సజావుగా పౌర సేవా అందించేందుకు చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించడం జరిగిందన్నారు.ఇదే విషయమై గ్రామాల్లో,గ్రామ సచివాలయం బయట ఈ ప్రకటనను ప్రదర్శించడం,దండోరా,వాట్సాప్ గ్రూపులు,స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా గ్రామ ప్రజలకు అందజేయడం జరుగు తుందన్నారు.కావున మండలంలోని అర్హత గల పౌరులు బియ్యం కార్డు,సంబంధిత సేవలను సకాలం లో సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాల్సిందిగా తహసీల్దార్ లక్ష్మీ నరసింహం కోరారు.ఈ కార్యక్రమంలో సిఎస్‌డిటి కరుణా కర్ ,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ విన్సంట్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ దెబ్బ రుచి ఎలా ఉంటుందో పాక్‌కు చూపించారు

**ఆపరేషన్ సింధూర్ పై అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం**

**అనంతపురం, మే 07 మనంన్యూస్ ప్రతినిధి :** భారత్ దెబ్బ కొడితే ఎలా ఉంటుందో.. ఇప్పుడు పాకిస్తాన్ కు బాగా తెలిసి వచ్చిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆపరేషన్ సింధూర్ పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయినందుకు ఎంతో ఆనందంతో పాటు గర్వంగా ఉందన్నారు. పాక్ ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం చేసిన ఈ ఆపరేషన్ దేశ ప్రజల గుండెల్లో ధైర్యాన్ని నింపిందన్నారు. ఎక్కడా పౌరులను లక్ష్యం చేయకుండా ఉగ్రమూకల స్థావరాలపైనే గురి పెట్టడం మన దేశ సైనికులకున్న విలువలను ప్రపంచానికి చాటి చెప్పినట్లు అయ్యిందన్నారు. అను నిత్యం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ ఎంతో మందినిభారత్ పైకి ఉసిగొల్పి పాకిస్థాన్ నరమేధం సృష్టిస్తున్నారన్నారు. అందుకే ప్రధాన మంత్రి మోదీ ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకున్నారన్నారు. ఉగ్రమూకలను ఏరివేసే వరకు భారత సైన్యం విశ్రమించకూడదని, దేశం మొత్తం ప్రధాని వెంట ఉందన్నారు. ఇందుకోసం ప్రధాన మంత్రి మోదీ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ఎన్డీయే కూటమి, రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులకు దేశ



ప్రజలందరి మద్దతు ఉంటుం దన్నారు. ఆపరేషన్ సింధూర్‌విజయవంతమైననేపథ్యంలో అనం త పురంఅర్బన్‌నియోజకవర్గప్రజలతరుపున సెల్యూట్ చేస్తున్నట్టుఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# భారత స్వతంత్ర చరిత్రలో ఒక మహో జ్వలశక్తి అల్లూరి

**- అల్లూరి సాగించిన సాయుధ పోరాటం భారత స్వతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం - జిల్లా ఎస్పీ వి.రత్న**

**పుట్టపర్తి మే 7 మనం న్యూస్** : భారత స్వతంత్ర చరిత్రలో ఒక మహో జ్వలశక్తి అల్లూరి సీతారామరాజు అని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న కొనియాడారు.స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్బంగా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ వి.రత్న అల్లూరి సీతారామ రాజు చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి సీతారామరాజు పాత్ర కీలకమైందని, పరిమిత వనరులతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన పోరాటయోధుడని ,మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేశారన్నారు. అల్లూరి సీతారామ



రాజు 1897 జులై 4 న విశాఖపట్నం జిల్లా పాండ్రంగి లో జన్మించారు. ,మన్యం ప్రజల దీన స్థితిగతులను పరిశీలించి, బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా మన్యం ప్రజలతో కలిసి పోరాడారన్నారు.గెరిల్లా యుద్ధ తంత్ర కళను ఉపయోగించి బ్రిటీష్ సైన్యానికి ముచ్చెమటలు పట్టించారు. స్థానికులు ఆయనను 'మన్యం వీరుడు' అని పిలుచుకునేవారు. అడ్డతీగల ,అన్నవరం, చింతలపల్లి కృష్ణదేవపేట రంప చోడవరం నర్సీపట్నం ప్రాంతాలలో ఆయన సాగించిన ఆయుధ పోరాటాలు అల్లూరిలోని అకుంఠిత స్వతంత్ర దీక్షకు ఆనవాలున్నారు.అపర దేశభక్తుడు అల్లూరి త్యాగాలు అజరామరం. ఆ వీరుడు స్ఫూర్తి భారతీయ యువతకు చిరస్మరణీయంగా నిలిచిపోతుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఏఆర్‌డిఎస్‌పి శ్రీనివాసులు ఏవో సుజాత, సూపరిడెంట్ సరస్వతి, ఆర్ ఐ లు మహేష్,వలి, డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, ఆర్.ఎస్.ఐ లు వీరన్న వెంకటేశ్వర్లు, ప్రదీప్ సింగ్, ఏఆర్ పోలీస్, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

# మడకశిరలో పెన్షన్ లబ్దిదారుల ధ్రువీకరణ పత్రాలు పరిశీలన



**మడకశిర,మే 07,మనంన్యూస్:** ప్రభుత్వ ఉత్తర్వు మేరకు,శ్రీ సత్య సాయి జిల్లా డిఅర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.నరసయ్య ఆదేశాల మేరకు పెన్షన్ లబ్దిదారుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించినట్లు వెలుగు అధికారులు, సిబ్బంది తెలిపారు. మడకశిర పట్టణంలోని ప్రభుత్వ ఏరియా అస్పత్రిలో బుధవారం అమరాపురం మండలంలోని అమరాపురం,ఆలద పల్లి పంచా యతీల పరిధిలోని వికలాంగులు పెన్షన్ లబ్దిదారుల ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు.మొత్తం 44మంది లబ్దిదారులు హాజరైనట్లు వెలుగు సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలోఆర్తోపెడ్ డాక్టర్ డేవిడ్ రాజ్, మడకశిర అస్పత్రి అర్ఎం డాక్టర్ దివాకర్,అస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శశిరేఖ,డి సి ఎచ్ఎం తిప్పేంద్రనాయక్, వెలుగు సిబ్బంది టీ.మంజునాథ,వెంకటేశు,నాగమ్మ అమరాపురంమండలండిఏలునేత్రావతి,వెల్ఫేర్‌అసిస్టెంట్‌దేవరాజు పాల్గొన్నారు.

# విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు

**- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



**పుట్టపర్తి, మే 07 మనంన్యూస్ :** మన్యం వీరుడు అల్లూరి సీతా రామరాజు విప్లవ జ్యోతి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కొనియాడారు. అల్లూరి వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్‌లో బుధవారం నిర్వ హించిన కార్యక్రమంలో, అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతికి అల్లూరి చేసిన సేవలను కొని యాడారు., అల్లూరి చేసిన స్వాతంత్ర్య పోరాటం ఎందరో వీరులకు స్ఫూర్తినిచ్చిందని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి చరిత్ర ఒక ప్రత్యేక అధ్యాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ సారధి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, ఏవో వెంకటనారాయణ, పర్యటక శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రావు, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, డిఐపి ఆర్ ఓ వేలాయుధం,కలెక్టరేట్‌అన్నిసెక్షన్లసిబ్బందిఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇరిగేపల్లి అంగన్వాడీ కేంద్రంలో కిశోరి వికాసం సమ్మర్ క్యాంప్

**అగళి,మే 07 మనంన్యూస్** : మండలంలోని ఇరిగేపల్లి అంగన్వాడి కేంద్రం నందు మంగళవారం సూపర్వైజర్ లీలావతి ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు అన్నపూర్ణ, సుధారాణి లు కిశోరి వికాసం సమ్మర్ క్యాంపును నిర్వహించారు.ఈ సందర్భంగా లీలావతి మాట్లాడుతూ బాల్య వివాహాల నియంత్రణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాల్సిన అవసరం ఎంతైనావుందని తెలియజేసారు.11 ఏళ్ళ నుండి 18 ఏళ్ళలోపు బాలికలను రిజిస్ట్రేషన్ చేసుకుని బాల్య వివాహాలు విద్య ఆరోగ్యం లోకపోషణ మొబైల్ ఆన్ లైన్ ద్వార కలిగే అనర్ధాలు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం కిశోర వికాసం సమ్మర్ క్యాంప్ పోస్టర్లను అవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఆశా కార్యకర్తలు,కిశోర బాలికలు, బాలికల తల్లులు పాల్గొన్నారు.



# అగళి ప్రభుత్వాసుపత్రి ఆకస్మిక తనిఖీ

– డిఎంఅండ్‌హెచ్‌ఓ ఫైరోజా బేగం



**అగళి,మే 07 మనంన్యూస్** : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్యాధికారిణి ఫైరోజా బేగం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులకు పట్ల అప్రమత్తంగా ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారిణి ఫైరోజా బేగం వైద్యాధికారులను ఆదేశించారు.రోగుల వివరాలను ఆసుపత్రి సిబ్బంది పనితీరు మందుల వివరాలను డాక్టర్ గాయత్రిని అడిగి తెలుసు కున్నారు, మందుల గదికి వెళ్లి రిజిస్టార్లను పరిశీలించారు. గ్రామాల్లో పరిసరా ల పరిశుభ్రత మురుగునీరు నిల్వ ఉండకుండా ప్రజలకు అవగాహన కల్పిం చాలన్నారు. ఆశా వర్కర్ల పనితీరు, గ్రామాలలో ఏఎన్ఎం ల వైద్య సేవలు తదితర అంశాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వైద్యాధికారిణి ఫై రోజా బేగం వెంట డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ మంజువాణి, ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ శివానంద, డాక్టర్ గాయత్రి, పీహెచ్ఎన్ లక్ష్మీదేవి, సూపర్వైజర్ జయమ్మ, ఏఎన్ఎంలు స్టాఫ్ నర్స్,ఫార్మసిస్ట్‌ఆరోగ్యకార్యకర్తలు రాజు,భూషణ్ నాయక్ తదితరులు ఉన్నారు.



# ఈఓఆర్డీని ఘనంగా సన్మానించిన సర్పంచ్ సుభాషిణి రామాంజనేయులు



**సింగనమల మే 7 మనం న్యూస్** : శింగనమల మండల ఈఓఆర్డీ వెంకట లక్ష్మిని ఆకలేడు సర్పంచు సుభాషిణి రామాంజనేయులు ఘనంగా సన్మానిం చడం జరిగింది.ఏంపీడీఓ భాస్కర్ ,పంచాయితీ సెక్రటరీలు నరసింహారెడ్డి, ఓబిరెడ్డి ఆధ్వర్యంలో సన్మానించినట్లు తెలియజేశారు.ఈఓఆర్డీ వెంకటలక్ష్మి సోమందేపల్లి ఎంపీడీఓగా ప్రమోషన్ పై వెలుతున్న శుభ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి ఘనంగా సన్మానించినట్లు తెలియజేశారు. ఈఓఆర్డీ వెంకటలక్ష్మి నీతి,నిజాయితీకి మారుపేరుగా నిలిచి పంచాయితీలలోని సమస్యలు పరిష్కారానికి ఏంతో కృషి చేశారని తెలియజేశారు. సోమందేపల్లి మం డలంలో కూడా ఎంపీడీఓ గా మంచి పేరు తెచ్చుకోవాలని వారు కోరారు.

# 9న కుంచిటిగర కల్యాణ మండపం ప్రధాన ద్వారం గడప పూజ

– అధ్యక్షులు అనంతరాజు



**మడకశిర,మే 07,మనంన్యూస్:** ఇదే నెల 9న శుక్రవారం కుంచిటిగర సంఘం ఆధ్వర్యంలో మడకశిర పట్టణ సమీపంలోని బేగార్లపల్లి క్రాస్ వద్ద నూతంగా నిర్మిస్తున్న కుంచిటిగర సముదాయ భవనం, కల్యాణ మండంపం ప్రధాన ద్వారంనకు ఉదయం 8-30 పూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అధ్యక్షులు బి.అనంతరాజు తెలిపారు.కావున మడకశిర తాలుకా కుంచిటిగర సంఘం డైరెక్టర్లు, కులభాందవులు,పాల్గొని విజయ వంతంచేయాల్సిందిగా అయన కోరారు. అధ్యక్షులు బి.అనంతరాజు కోరారు.

# మృతి చెందిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షలు అందించిన పరిటాల శ్రీరామ్

– టీడీపీ సభ్యత్వం అంటే కుటుంబానికి భరోసా.. దేశం నేత పరిటాల శ్రీరామ్

– మంత్రి నారా లోకేష్ ఆలోచన.. దేశంలో అన్ని పార్టీలకు ఆదర్శమన్న శ్రీరామ్



**ధర్మవరం మే07 మనం న్యూస్ :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టి.డి.పి కార్యకర్త కుటుంబానికి మంజూరైన రు.5లక్షల ఇన్సూరెన్స్ మొత్తాన్ని నియోజకవర్గం టి.డి.పి ఇంచార్జి పరిటాల శ్రీరామ్ బుధవారం అందజేశారు. ధర్మవరం రూరల్ మండలం రేగాటిపల్లి పంచాయతీ పరిధిలోని సీతారాంపల్లికి చెందిన తెలుగుదేశం కార్యకర్త మారుతి ఈ ఏడాది జనవరి 11న రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఆయన మృతి చెందిన విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న పరిటాల శ్రీరామ్ అతడి



కుటుంబానికి సభ్యత్వ నమోదు ద్వారా వచ్చే ఇన్సూరెన్స్ మొత్తం అందేలా చొరవ తీసుకున్నారు. తాజాగా ఇందుకు సంబంధించి 5లక్షల రూపాయలు మృతుడు మారుతి సతీమణికి మంజూరైంది. ఈ నేపథ్యంలో పరిటాల శ్రీరామ్ రు. 5లక్షల చెక్కును మారుతి సతీమణికి అందజేశారు. మండల నాయకులు, గ్రామస్థులతో కలసి మారుతి ఇంటికి వెళ్లారు. అక్కడ ఆయన భార్య పిల్లలను పరామర్శించారు.కాగా 5లక్షల రూపాయల సాయం అందించడంపై మృతుడి భార్య కృతజ్ఞతలు తెలియజేశారు. తన భర్త పార్టీలో ఎంతో కష్టపడి పని చేసే వారని.. తమ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్నా, శ్రీరామ్ అన్నా ఎంతో ఇష్టమన్నారు. ఇప్పుడు తన భర్త మరణంలో తెలుగుదేశం పార్టీ ఈ స్థాయిలో సాయం చేస్తుందనుకోలేదన్నారు ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం అంటే కుటుంబానికి ఒక భరోసా అన్నారు. కేవలం వంద రూపాయలు కడితే 2లక్షల రూపాయల సాయం అందేదని.. ఇప్పుడు దానిని 5లక్షలకు పెంచారన్నారు. ఒక రాజకీయ పార్టీలో కార్యకర్తలకు ఇన్సూరెన్స్ చేయించాలని నారా లోకేష్ చేసిన ఆలోచన ఇప్పుడు ఎన్నో కుటుంబాలను ఆదుకుంటోందన్నారు. దేశంలో అన్ని పార్టీలకు తెలుగుదేశం పార్టీని ఒక ఆదర్శంగా మార్చిన ఘనత నారా లోకేష్ కే దక్కుతుందన్నారు. చనిపోయిన మారుతి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు.

# గవర్నమెంట్ జాబ్ ముద్దు – గవర్నమెంట్ బడులు వద్దా?



**గార్లదిన్నె మే 7 మనంన్యూస్** :
నేటి సమాజంలో ఒక విస్మయకరమైన వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తోంది. లక్షలాది కుటుంబాలు తమ పిల్లలు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడాలని కలలు కన్నుతున్నారు. కానీ అదే కుటుంబాలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చడానికి మాత్రం వెనకడుగు వేస్తున్నాయి.ఇది సగటు సమాజంలో ప్రభుత్వ పాఠశాలల పట్ల ఏర్పడిన అపనమ్మకానికి ప్రతిబింబం.ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఎందుకు తగ్గింది? ప్రభుత్వ బడులపై వ్యతిరేకతకు కొన్ని కారణాలు మౌలిక వసతుల లోపం: తాగు నీరు,టాయిలెట్లు, మెస్ లు, ఇన్ఫ్రాస్ట్రక్చర్, వంటివి చాలా చోట్ల సరిగా లేకపోవడం. శాశ్వత భవనాల లేమి: కొన్ని స్కూల్లు అద్దె భవనాల్లో నడుస్తూ, ఆట స్థలాల్లేకుండా కొనసాగుతుండడం. ఉపాధ్యాయుల కొరత : ఖాళీ పోస్టులు నింపకపోవడం, తరచు బదిలీలు. నిర్లక్ష్య బోధన: కొంతమంది ఉపాధ్యా యుల్లో ఉన్న అంకితభావ లోపం. ఆంగ్ల మాధ్యమ ఆకర్షణ: "ఇంగ్లీష్ మాధ్యమం తప్ప భవిష్యత్తు లేదు" అన్న అపోహ. ఫలితాలపై అపోహలు: ప్రైవేట్ పాఠశాలలు 100% ఫలితాలతో ఆకట్టు కుంటే, ప్రభుత్వ బడుల విజయాలు ప్రచార లోపంతో మిగులుతాయి. ప్రతిష్టాపరమైన అపోహలు: "పేదవాళ్ళ పిల్లల స్కూల్" అనే తప్పుడు దృక్పథం. కానీ వీటన్నిటిని అధిగమించి చాలా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధనలతో ప్రైవేటు పాఠశాలకు దీటుగా మంచి ఫలితాల రాబట్టడం జరిగింది.ఇటీవల పదవ తరగతి ఫలితాల్లో అనేక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్లవారి కంటే మెరుగైన ఫలితాలు సాధించారు.పలు ప్రభుత్వ బడులు నూతన మౌలిక వసతులు, ఆంగ్ల మాధ్యమ బోధనతో ఆకర్షణీయంగా మారాయి. దేశంలో ఉన్నత స్థానాల్లో ఉన్న రాజకీయ నాయకులు, సివిల్ సర్వెంట్లు, ప్రముఖులు చాలామంది ప్రభుత్వ బడులే చదివినవారే.ప్రభుత్వ బడుల విలువ : ప్రభుత్వ బడులలో మంచి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉండడం , ఉచితంగా విలువలతో కూడిన విద్యా బోధనలు చేయడం అది సామాజిక సమానత్వంకి: అన్ని వర్గాల పిల్లలు ఒకే స్థాయిలో విద్యనభ్యసించడం వంటివి ప్రభుత్వ బడుల విశ్వసనీయతను మచ్చు తునక ప్రభుత్వ బడుల విశ్వసనీయతను పెంచే కొన్ని మార్గాలుమౌలిక వసతుల అభివృద్ధి: స్మార్ట్ క్లాస్‌రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్స్, పరిశుభ్రత, ఆటస్థలాలు. ఉపాధ్యాయ నియామకాలు: ఖాళీ పోస్టుల భర్తీ, శిక్షణతో నాణ్యత గల బోధన. విద్యా విధానాల నవీకరణ : నైతిక విలువలు, పౌర శాస్త్రం, సామాజిక బాధ్యతలపై ఆధారిత పాఠ్యాం శాలు. సానుకూల అవగాహన: విజయవంతమైన విద్యార్థుల కథలు, ప్రభుత్వ పాఠశాలల విజ యాలను ప్రజల్లోకి తీసుకురావడం. ప్రభుత్వాలు గవర్నమెంట్ బడులలో చదివిన వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యత పెంచితే ప్రభుత్వ పాఠశాలల పట్ల సమాజపు ఆలోచనలు కొంత వరకు మారవచ్చు మార్పు ఎవరి నుండి మొదల వాలి? ప్రభుత్వాలు – వసతులు కల్పించాలి, నాణ్యమైన టీచర్లను నియమించాలి. ఉపాధ్యా యులు – తమ బాధ్యతను నిబద్ధతగా నిర్వర్తిం చాలి. తల్లిదండ్రులు – ప్రభుత్వ బడులపై విశ్వా సంతో పిల్లలను చేర్చాలి. సమాజం – ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్టను అర్థం చేసుకుని ఆ మౌలి కతను గౌరవించాలి.ప్రభుత్వాలు ఇప్పటికే ప్రభుత్వ బడులలో మధ్యాహ్న భోజనం కల్పించడం, ప్రభుత్వ హాస్టలలో మెస్ ఛార్జీలు పెంచడం, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పిం చడం చేస్తున్నా కూడా ఇంకా చాలా మందిలో ప్రభుత్వ పాఠశాలల పట్ల అపనమ్మకం పోవట్లేదు, బడుగు, బలహీన వర్గాలకు మాత్రమే ప్రభుత్వ బడులు అనే నినాదం మారి అందరికి నాణ్యమైన విద్య ప్రభుత్వ బడులతో కూడా సాధ్యం అనే



విధంగా ముందుకు సాగి నప్పుడే ప్రభుత్వ బడుల పట్లసమాజంలో నమ్మకం పెరుగుతుంది. గవర్న మెంట్ బడులు పిల్లలను ఉన్నతమైన భవిష్యత్తు వైపు నడిపించే గుడులు, వాటిని నమ్మడం ప్రోత్స హిం చడంఅందరి బాధ్యత

**జి. అజయ్ కుమార్**

# 15మందికి ఎంపీడీఓలుగా పదోన్నతులు

ఉత్తర్వులు అందజేసిన జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ



**అనంతపురం మే 07 మనం న్యూస్ ప్రతినిధి :** పంచాయితీ రాజ్ వ్యవస్థలో పరిపాలనాధి కారులు, విస్తరణాధికారులుగా పనిచేస్తూ యం.పి.డి.ఓ లుగా పదోన్నతులు పొందిన పదిహేను మందికి బుధవారం జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ ఉత్తర్వులు అందజేశారు. పదోన్నతులు పొందిన వారిలో అనంతపురము జిల్లా నుండి 5 మంది,శ్రీ సత్య సాయి జిల్లా నుండి 10 మంది మొత్తం 15మంది ఉన్నారు. వారికి ఉమ్మడి అనంత పురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ తన చాంబర్ లో నియామక ఉత్తర్వులు అందజేశారు. పదోన్నతులు పొందిన ఉద్యోగులకు అభినందనలు తెలియజేసారు. ప్రమోషన్లు పొందిన వారు మరింత భాద్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. వ్యవస్థకు మంచిపేరు తీసు కురావాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఉప ముఖ్య కార్య నిర్వహణాధికారి వెంకట సుబ్బయ్య, ఎస్టాబ్లిష్మె ంట్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మున్సిపాలిటీకి 92.50 కోట్లు నిధులు విడుదల



### ఎమ్మెల్యే పద్మభూషణ్ బాలయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు



**హిందూపురం టౌన్ మే 07 మనం న్యూస్** : హిందూపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నేడు హిందూపురం మున్సిపాలిటీకి 92.50 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసినందుకు హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ శ్రీ నందమూరి బాలకృష్ణకి కృతజ్ఞతలు తెలియజేసిన మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ మరియు టీడీపీ నాయకులు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ గతంలో 66కోట్లతో అంచనాలు తయారు చేసి ప్రతిపాదనలు జరిగినది. ఆ తరువాత ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడంతో పట్టించుకోలేదు. మరల తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత అప్పటి 66 కోట్లు, ఇప్పటికీ 92.50 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపిన తరువాత బాలయ్య బాబు గారు అహర్నిశలు కష్టపడి, హిందూపురం పట్టణ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో 92.50 కోట్ల రూపాయలు మంజూరు చూపించిన ఘనత మన బాలయ్య బాబుకే దక్కుతుందని తెలియజేశారు.ప్రభుత్వం నుండి నేడు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా బాలయ్య బాబుకి పుర ప్రజల తరపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపినారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు స్వీట్స్ పంచుకొన్నారు. ఈ కార్యక్రమంలోకౌన్సిలర్లుటీడీపీ సీనియర్ నాయకులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు

# కర్నాటక మద్యం అక్రమ రవాణా నివారణకు గట్టి చర్యలు



### – ప్రొహిబిషన్ అండ్ ఎక్స్ సైజ్ సీఐ సోమశేఖర్

**మడకశిర,మే 07,మనన్యూస్:** మడకశిర నియోజకవర్గం కర్నాటక సరిహద్దులో ఉన్న కారణంగా కర్నాటక మద్యం అక్రమ నివారణకు గట్టి చర్యలు చేపట్టినట్లు మడకశిర ప్రైహిబిషన్ అండ్ ఎక్స్ సైజ్ శాఖ సీఐ డి.సోమశేఖర్ తెలిపారు.బుధవారం తన కార్యాలయంలో విలేక రులతో అయన మాట్లాడుతూ కర్నాటక మద్యం అమ్మకాలను నివారించే దానిలో భాగంగానే బుధవారం తనతో పాటు ,తమ పోలీసు సిబ్బంది కలసి గుడిబండ,రొళ్ల మండలాల్లో విస్తృతంగా పర్యటించడం జరిగిందన్నారు. మధ్యాహ్నం సుమారు 02.00 గ%శీ%టల సమయ%శీ%లో గుడిబండ మండలంలోగల దాసరపల్లి క్రాస్ వద్ద సావిత్రమ్మ,భర్త దివంగత చందక చెర్లప్ప, దాసరపల్లి గ్రామం గుడిబండ మండలం వ్యక్తి వద్ద నుండి 56 డిప్స్ (90 ఎంఎల్) అఫ్ రాజా విస్కీ సచేట్స్ అఫ్ ఎన్ డి పి ఎల్, కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అదేవిదంగా మధ్యహ్నం సుమారు 4 గంటల సమయంలో రొళ్ల మండలంలో గల గోవిందాపురం క్రాస్ వద్ద కరియన్న, తండ్రి హనుమంత రాయప్ప, కేపీ తండా గ్రామం, రొళ్ల మండలం అనే వ్యక్తి వద్ద నుండి 96 డిప్స్ (90ఎంఎల్) అఫ్ ఒరిజినల్ ఛాయస్ డీలక్స్ విస్కీ ఎన్ డి పి ఎల్ కర్ణాటక మద్యంతో పాటు టీవీఎస్ ఎక్స్ ఎల్ -100, రిజిస్ట్రేషన్.కె ఏ 64- కివ్యూ -2786 స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.ఈ దాడులలో మడకశిర ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి. సోమశేఖర్, పుట్టపర్తి ఇ ఎస్ టి ఎఫ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీ హరి కృష్ణ , ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఓంసింహ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, భరత్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి జయంతి వేడుకలు



**గోరంట్ల, మే 07 మనం న్యూస్** : గోరంట్ల పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నందు ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆర్యవైశ్య యువజన సంఘాల ఆధ్వర్యంలో వాసవి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు, తోలుత పట్టణంలోని వాసవి దేవాలయం ఎదుట పతాకావిష్కరణ నిర్వహించి ప్రతి ఏడాది ఆనవాయితీగా రామ్మోహన్ గుప్త ఇంటి నుండి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు, అదేవిధంగా ఆలయ ప్రధాన అర్చకులు నాగేంద్ర శర్మ ఆధ్వర్యంలో వాసవి మాతను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, అనంతరం సాయంత్రం పురవీధుల గుండా వాసవి మాతను ప్రత్యేక వాహనంలో అలంకరించుకొని ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, కులస్తులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు



**గుత్తి రూరల్ మే 07 మనం న్యూస్:** గుత్తి పట్టణము లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయము నందు బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా తెల్లవారు జామున 108 కలిశాలతో అమ్మవారికి క్షీరాభిషేకము, కుంకుమార్చన, హెూమము, పూర్ణాహుతి కార్యక్రమము అత్యంత భక్తి శ్రద్ధలతో ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమము నందు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య అధ్యక్ష కార్యదర్శులు మాకం శ్రీకాంత్, కలుగొట్ల కిషోర్ బాబు, సహాయ కార్యదర్శి కే నాగ సుదర్శన్, మహిళా మండలి అధ్యక్ష కార్యదర్శులు రాధాదేవి, కృష్ణవేణి, కోశాధికారి గీతా ఆర్యవైశ్యుల పాల్గొనడం జరిగినది.

# ప్రజల బాగోగుల కోసమే ప్రజా సమస్యల పరిస్కార వేదిక



### – ఎమ్మెల్యే టీటీడీ సభ్యులు ఎంఎస్ రాజు

**మడకశిర,మే 07,మనంన్యూస్:** నియోజకవర్గం ప్రజల బాగోగుల కోసమే ప్రజా సమస్యల పరిస్కార వేదిక లక్ష్యమని ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు తెలిపారు.మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రజా సనస్యల పరిస్కారం వేదిక కార్యక్రమం నిర్వహించారు.ఎమ్మెల్యేతో పాటు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర కుంచిటి వక్కలిగ సాధికారత సమితి కన్వీనర్ వివిఎం పాండురంగప్ప తదితరులు కలసి ప్రజలనుంచి వినతి పత్రాలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రజల నుంచి వచ్చిన సమస్యలను శాఖల వారీగా అధికారులతో అయన చర్చించారు. వాటిని వెంటనే పరిష్కరించాలని అధేశించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అన్ని శాఖల అధికారులు తమ వంతు బాధ్యతగా పాటుపడుతూ ప్రభుత్వానికి,ప్రజాప్రతినిధులకి మంచి పేరు తీసుకుని రావాల్సిందిగా అయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,సిబ్బంది, పార్టీనాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.



## వైభవంగా వాసవీ జయంతి ఉత్సవాలు..

### పాల్గొన్న జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ



**అనంతపురం మే 07 మనంన్యూస్ ప్రతినిధి:** వాసవీ కన్యాకాపరమేశ్వరి జయ ంతి ఉత్సవాలు బుధవారం అనంతపురంలో ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా స్థానిక వైశ్యా హాస్టల్ నుండి గుల్జార్ పేటలో గల అమ్మవారి శాల వరకూ అమ్మవారి ఊరేగింపు జరిగింది.ఈ ఊరేగింపులో ఆర్యవైశ్య మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళా సంఘం వారు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ను సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. కార్యక్ర మంలో అనంతపురము ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు మచ్చా నరసింహులు,కార్యదర్శి టంగుటూరి నాగభూషణం, ఆర్.సి.వి.యస్ ట్రస్ట్ అధ్యక్షులు పొలమడ రమేష్, ఆర్.సి.వి.యస్ హాస్టల్ అధ్యక్షులు మేడా రామనాథ్, క్రిష్టం రఘు, ఆర్యవైశ్య కుల పెద్దలు,పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్



**గుత్తి రూరల్ మే 07 (మనంన్యూస్):** గుత్తి పట్టణం లోని ఆర్కే ఫంక్షన్ హల్ నందు కె ఎస్ కె యూట్యూబ్ ఛానల్ సునీల్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఆయన వివాహానికి గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి, పామిడి టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ బుధవారం నూతన వదువరులనుఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ గుప్తా, మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూరు బి, ఎంపీపీగాండ్లపాటివిశాలాక్షి,వైస్‌చైర్పర్సన్‌వరలక్ష్మి,జనసేన పార్టీ సమన్వయకర్త మణికంఠ,టిడిపి పట్టణ అధ్యక్షుడు ఎంకే చౌదరి,యువ నాయకుడు షఫీ,గుత్తి పట్టణ,మండలవివిధపార్టీనాయకులు కార్యకర్తలు, అధికారులు అనధికారులు, విలేకరుల బృందం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగినది.

## రైతులు సబ్సిడీతో అందించే దాణాను సద్వినియోగం చేసుకోండి

### మండల పశువైద్యాధికారి రమేష్



**గార్లదిన్నె మే 7 మనంన్యూస్ :** మండలంలో పాడి పశువులు ఉన్న రైతులకు దాణాను 50% శాతం సబ్సిడీతో అందజేయడం జరుగుతుం దని మండల పశువైద్యాధికారి రమేష్, ఎర్రగుంట్ల పశువైద్యాధికారి ఆంజనేయులు నాయక్, పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువు సమయంలో పాడి పశువులు పోషణ భారంను తగ్గించడానికి దాణాను ప్రభుత్వ అందజేస్తుందని, 50 కేజీలు పశువులు దాన మొత్తం విలువ వెయ్యి పది రూపాయలు కాగా 50% సబ్సిడీతో అనగా 555 రూపాయలుతో 50 కేజీలు బ్యాగు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులో మొదటి విడతలో ఒక్క రైతుకు ఒక బ్యాగు మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. దాన కావాల్సిన రైతులు రైతు సేవ కేంద్రంలో ఉన్న అనిమల్ సిబ్బంది అసిస్టెంట్లను సంప్రదించి ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకోవాలని వారు తెలిపారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పూజలు



**రాప్తాడు, మే 7, మనంన్యూస్:** రాప్తాడు మండలం రాప్తాడు గ్రామంలో నిర్మించిన వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో బుధవారం సాయంత్రం స్థానికులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆలయములోని దేవుని విగ్రహాలకు నూతన దుస్తులు, పూలు, నగలతో అలంకరించారు. ఆలయ కమిటీ సభ్యులు, రాప్తాడు గ్రామ పెద్దలు హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులు హాజరై మొక్కలు తీర్చుకున్నారు.



## నూతన వధువరులను ఆశీర్వదించిన హనుమంతనాథ స్వామీజీ



**రొళ్ల,మే 07,మనంన్యూస్:** మండల కేంద్రమైన రొళ్లలోని శ్రీ లక్ష్మీ ప్యాలేష్ లో మంగళవారం రాత్రి జరిగిన రొళ్ల మండలంలోని హనుమంతనపల్లి, కొత్త పాళ్యంగ్రామాలకు చెందినవారి వివాహ రిసెప్షన్ కు ఏలేరాంపుర కుంచిటిగర సంస్థానం పిటాదిపతి డాక్టర్ శ్రీశ్రీ శ్రీ హనుమంతనాథ స్వామీజీ,మడకశిర కుంచిటిగర సంఘం అధ్యక్షులు,రొళ్ల జడ్పీటీసీ బి.అనంతరాజు,రాష్ట్ర కుంచిటివక్కలిగా సాధికారత సమితి కన్వీనర్ వీఎం పాండురంగప్పలు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.ఇరు కుటుంబ సభ్యులకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు.తమ ఆహ్వానం మన్నించి వివాహ వేడుకలకు హాజరైనస్వామీజీతో పాటు అతిథులకు శాలువాకప్పి ఘనంగా సన్మానించారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డితో భేటీ అయిన డాక్టర్ బత్తల హరిప్రసాద్



**కదిరి మే 07 మనంన్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో కదిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ బత్తల హరిప్రసాద్ తాడేపల్లిలోతాడేపల్లిలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డికి వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహు కరించి సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ డాక్టర్ బత్తల హరిప్రసాద్‌తో కదిరి నియోజవర్గ రాజకీయంపై అలాగే మున్సిపల్ చైర్మన్ చేజారనంపై విషయంపై చర్చించారు. రాబోవు రోజుల్లో మంచి రోజులు వస్తున్నాయని పార్టీకి కష్టపడాలని నాయకులను కార్యకర్తలను కలుపుకొని పోవాలని ఈ సందర్భంగా బత్తల హరిప్రసాద్‌కు సూచించారు.

## ఘనంగా శ్రీ షిర్డి సాయిబాబా దేవాలయం 15వ వార్షికోత్సవ వేడుకలు

– భారీ ఎత్తున భక్తజనం



**మడకశిర,మే 07,మనంన్యూస్:** మడకశిర పట్టణంలో వెలసిన శ్రీ షిర్డి సాయిబాబా దేవస్థానములు 15వ వార్షికోత్సవ వేడుకలను బాబా దేవస్థానములు కమిటీ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ షిర్డి బాబాకు విశేషమైన ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిదంగా శ్రీ దత్త బాణాలింగేశ్వర,శ్రీ ఆంజనేయ స్వామి,దత్తాత్రేయ తదితర దేవత మూర్థులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాగాడా హారతి,మహామంగళ హారతి,తీర్థ ప్రసాద వినియోగం గావించారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా భారీగా భక్తజనం హాజరై బాబాతో పాటు,దేవాలయం ప్రాంగణంలో ఉన్న దేవుళ్లను దర్శించుకున్నారు.ఉదయం నుంచి అన్న సంతర్పణ చేపట్టారు. అన్నదానం, తదితర సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు బాబా దేవాలయం వ్యవస్థాపకులు మాజీ డివిస్పీ ఓ.చంద్రశేఖర్ రెడ్డి దంపతులు శ్రీమతి విజయ లక్ష్మిలతో పాటు ఆలయ కమిటీ సభ్యులు కలసి శాలువా కప్పి,పూలమాలలువేసి, మెమోం టోలను అందించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఈ ప్రాంత భక్తులేకాక కర్నాటక,ఉమ్మడి అనంతపురము జిల్లా నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు,యాత్రికులు పాల్గొన్నారు.





## వేసవిలో లోతు దుక్కులు - బహుళ ప్రయోజనాలు



**నంబుల పూలకుంట మే 7 మనం న్యూస్ :** వ్యవసాయ కార్యాలయం వద్ద వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి మనం విలేకరులతో మాట్లాడుతూఈ వేసవిలో తొలకరి వర్షాలు పడిన వెంటనే లేదా ఐదు లేదా ఏడు రెక్కలు బాతు కాళ్ళ నాగలితో గాని లోతు దుక్కులు చేసినట్లయితే వేసవిలో కురిసిన వర్షపు నీరు అంతా భూముల్లోకి ఇంకి పోతుంది. అంతేకాకుండా మొండి జాతి కలుపు మొక్కలైన తుంగ మరియు గరిక వేర్లు, దుంపలు ఎండ వేడిమికి గురైచనిపోతాయి. అంతేకాకుండా తెగుళ్లు మరియు చీడపీడలు నివారించవచ్చు. చిజిల్ నాగలితో పొలంలో ప్రతి రెండు మీటర్లకు సుమారు రెండు అడుగుల లోతు వరకు లోతు దుక్కి వాలుకు అడ్డంగా దున్నుకుంటే భూమి లోపలి గట్టి పోర పగిలి, వర్షపు నీరు ఎక్కువగా నిలువ చేసుకోవచ్చు. ఒకవేళ వాలుకు అడ్డంగా కాకుండా వాలుకు అనుకూలంగా దున్నితే సాళ్ల వెంట వర్షపు నీరు పరిగెత్తి సారవంతమైన మట్టి అంతా వరవడికి గురిచేసి భూమిని నిస్సారంగా తయారుచేస్తుంది. కనుక లోతు దుక్కుల వలన నేలలోని నీరు ఇంకని పొరలు తొలగిపోయి, నీరు ఇంకే గుణం పెరుగుతుంది. దీనివలన భూమిపై పడిన ప్రతి వర్షపు నీటి బిందువు అక్కడికక్కడే ఇంకి నీరు పరి రక్షింపబడుతుంది. తద్వారా నేల కోతను కూడా నివారిస్తుంది. అంతేకాకుండా వర్షధార పంటలు వివిధ కీలక దశల్లో బెట్టకు గురైనప్పుడు పంట వేర్లు లోతుగా పోవడం వలన నేల లోపలి పొరల్లోని తేమను మరియు పోషకాలను గ్రహించి బెట్టను తట్టుకునే శక్తి ని చేకూరుస్తుంది.

## మన్యం వీరుడు అల్లూరి పోరాటం...తరతరాలకు స్ఫూర్తిదాయకం

– జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పోలీసులు



**అనంతపురం క్రైమ్ మే 7 మనం న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు 101 వ వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏ.ఆర్ డీఎస్పీ మాట్లాడుతూ బ్రిటిష్ వారి గుండెల్లో సింహస్వప్నంగా నిలిచిన విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు పోరాటపటిమను కొనియాడారు. బ్రిటిష్ వారి నిరంకుశ చర్యలు వలన ప్రజలు ఎదుర్కొంటున్న దీనస్థితిగతులను పరిశీలించి ప్రజలను చైతన్య పరిచి విప్లవానికి నాంది పలికాడన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల వయసు లోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అని, ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. ఆయన దేశభక్తి స్ఫూర్తి, భారతీయ జాతీయవాదం జ్వాలలను రేకెత్తించిందని, దేశంలో బ్రిటిష్ పాలకుల దోపిడీ, దురాగతాలు, దమనకాండలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేపట్టేందుకు అనేకమందిని ప్రేరేపించిందని గుర్తుచేశారు. సీతారామరాజు సాగించిన సాయుధ పోరాటం తెలుగు జాతి చరిత్రలో గొప్ప ఘట్టంగా చిరస్థాయిగా నిలిచి ఉంటుందని, తెలుగు జాతి తెగువకు నిలువెత్తు నిదర్శనమని, ఆయన త్యాగశీలిని, పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత సమాజాభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయం ఏ.ఓ రవిరాంనాయక్, ఆర్ ఐ పవన్ కుమార్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, ఆర్ ఎస్ ఐ జాఫర్, గాండ్ల హరినాథ్ , లక్ష్మినారాయణ, ఆర్ ఎస్ ఐ మగ్బూల్, ఏఆర్ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బహుజనులకు రాజ్యాధికారం బిఎస్పితోనే సాధ్యం

– బీఎస్పీ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతం కుమార్




**హిందూపురం టౌన్ మే 07 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా,హిందూపురం నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బహుజన సంకల్ప సభ ను జాతీయ అధ్యక్షురాలు బెహన్ మాయావతి ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గౌ “బందెల గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలో మొదలైన బహుజన సంకల్ప సభను రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి ర్యాలీగా రైల్వే రోడ్ మీదుగా పెద్ద ఎత్తున కార్యకర్తలతో నినాదాలతో డప్పులతో బ్యాండ్ మేళాలుతో సభ స్థలం కు చేరుకొని అనంతరం జరిగిన బహుజన సంకల్ప సభ కార్యక్రమంలో బందెల గౌతమ్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు విద్య వైద్యం ఉపాధి స్వేచ్ఛ సమానత్వాన్ని పొందలేక అగ్రకులాలకు ఊడిగం చేస్తూ అగ్రకులాల వారు పంపి నీ చేసే తాయిలాలకు తలొగ్గి మన బహుజనులు బ్రతుకులు మాత్రం మారలేని దీనస్థితికి చేరుకుంటున్నామే తప్ప అభివృద్ధి వైపు మనలను వారు నడిపించడం లేదు. అందుకే బహుజన్ సమాజ్ పార్టీ మనందరి కోసం ఏర్పడిన పార్టీ బెహన్ కుమారి మాయావతి నాయకత్వంలో బీసీలకు కులగనన చేపట్టాలని జాతీయస్థాయిలో జరిగిన ఒత్తిడి మేరకే కేంద్ర ప్రభుత్వం బీసీ కుల గననకు ఆమోదించిందని అది బీఎస్పీ విజయంగా అభివర్ణిం నించారు.మహాత్మా జ్యోతిరావు పూలే బి. ఆర్.అంబేడ్కర్‌మాన్యవర్ కాన్షిరాం కలలు కన్న కోరుకొన్న రాజ్యాధికారం మనంవేసే ఓటుతోనే అది కూడా బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుతోనే సాధ్యం అని అందరిలో చైతన్యాన్ని నింపారు. అదేవిధంగా పార్లమెంట్ అధ్యక్షులు కొల్ల కుంట నాగ రాజు మాట్లాడుతూ, భోజనాలందరూ ఐక్యమత్యంతో ముందుకు పోవాలన్నారు. ఓట్లు మనవి సీట్లు మాత్రం వారివి అని తెలిపారు. ఈరోజు స్వచ్ఛందంగా ఎంతమంది పెద్ద ఎత్తున రావడం బహుజనుల్లో చైతన్య%శీ% మొదలైంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అంపావతిని గోవిందు. ఇర్ఫాన్ హిందూపురం ముఖ్య నాయకులు కోల్లకుంట నాగరాజు నాజీమ్ బాషా,రామాంజనేయులు పెన్నయ్య బిఎస్పీ జిల్లా నాయకులు హనుమంతు ది రాజేంద్రప్రసాద్ వినయ్ కుమార్ ఎస్ఆర్ పల్లి శ్రీనివాసులు ఆదినారాయణ ఖాదర్ బాషా రాజేంద్రప్రసాద్ నాయకులు దాసరిశ్వరయ్య మౌలాలి తలందరు బాబు సుబ్బరాయప్ప గంగప్ప కొండప్ప మూర్తి పెద్ద సంఖ్యల మహిళా కార్యకర్తలు పాల్గొని ఈ బహుజన సంకల్ప సభను గణ విజయం చేశారు.

## భారత్ సత్తాను చాటిన ఆపరేషన్ సింధూర్..

- దేశంలో ప్రతి ఒక్కరూ ప్రధాని మోడీకి అండగా నిలుస్తాం..
- జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి భవాని రవికుమార్



**అనంతపురం, మే 7 మనంన్యూస్ :** గత 15 రోజుల క్రితం జమ్మూకాశ్మీర్ లోని పహల్గావ్ లో జరిగిన ఉగ్రదాడికి ప్రతిగా భారత్ జరిపిన ఆపరేషన్ సింధూర్ భారత్ సత్తా ఏమిటో ఉగ్రముకులకు తెలిసి వచ్చేలా చేసింది. దేశంలోని ప్రతి పౌరుడు భారత ప్రధాని నరేంద్ర మోడీ వెనుక ఉన్నారని... జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి భవాని రవికుమార్ అన్నారు. ఎక్కడ పౌరులను లక్ష్యం చేయకుండా ఉగ్రముగల స్థావరాలపైనే గురిపెట్టడం మన ఆర్మీకి ఉన్న నిబద్ధతను చాటిందన్నారు. ఆపరేషన్ సింధూర్ భారతదేశ ప్రజల ఆత్మాభిమానంగా భావిస్తున్నారని భవాని రవికుమార్ పేర్కొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డిని సత్కరించిన ధర్మవరం వైసిపి ఎస్సి సెల్ అధ్యక్షులు నారాయణ స్వామి



**ధర్మవరం మే 07 మనంన్యూస్ :** ధర్మవరం నియోజకవర్గం వైసిపి ఎస్. సి. సెల్ విభాగం అధ్యక్షులు గరుడంపల్లి నారాయణ స్వామి బుధవారం వైసిపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని కలసి కృతజ్ఞతలు తెలిపారు అంతేకాక ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో వైసిపి ఎస్. సి. సెల్ నాయకులు చౌడప్ప, బడన్నపల్లి నరసింహులు, కుణుతూరు గోపాల్,గజ్జల శివ,అజంతా కృష్ణ, రమణ స్వామి, విజయ్ కుమార్, గరు దంపల్లి తేజ, మల్లికార్జున, తాడిమర్రి నాగరాజు, రామాంజనేయులు, బత్తుల నాగార్జున, ఓబులేసు, నామాల రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా వాసవి జయంతి వేడుకలు

- అమ్మవారి కళాశాలతో భారీ ఊరేగింపు
- భక్తులను ఎంతగానో ఆకట్టుకున్న ఉయ్యాల ఉత్సవం



**అమరాపురం,మే 07,మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురంలో వెలసిన కన్యాకాపరమేశ్వరి దేవాలయంలో శ్రీ వాసవి జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మ వారి జయంతివేడుకలసందర్భంగా ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, గోమాత పూజ, అభిషేకం,తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్య వైశ్య మహిళా భక్తులు అమ్మవారి కళశ ములతో పుర వీధులలో భారీ ఊరేగింపు చేపట్టారు. సహస్రనామార్చన, భజనలు, అమ్మవారికి వివిధ పూజ కార్యక్రమాలతో పాటు ఉయ్యాల సేవా భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఆలయం ప్రధాన అర్చకులు నరసింహ పట్టార్,హరీష్ బట్టర్ లు కలసి అమ్మవారికి విశేష పూజలను జరిపించి మహా మంగళారతులు తీర్థ ప్రసాదాలను వినియో గించారు. భక్తులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అమ్మవారి ఉత్సవ విగ్రహముల ను మేళ తాళాలతో భజన, ఆర్యవైశ్య మహిళ మాతలు నృత్యములతో పురవీధులలో ఊరేగింపు చేపట్టారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళ మాతలు, భక్తులు,ఆర్య వైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ఆర్టీటిపై ఆంక్షలు విదిస్తే ఉద్యమాలు ఉద్ధృతం చేస్తాం



3వ రోజు రిలే దీక్షల్లో..సిపిఐ జిల్లా కార్యదర్శి జాపర్

**అనంతపురం మే 07 మనంన్యూస్ ప్రతినిధి :** ఆర్టీటిపై ఆంక్షలు అడ్డంకులు విధిస్తే తాము ఉద్యమాలు ఉద్ధృతం చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి జాపర్ పేర్కొన్నారు.ఆర్టీటి ఎఫ్.సి.ఆర్.ఏ ను రెన్యువల్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలు టివి. రెడ్డి అధ్యక్షతన జరిగాయి.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి జాపర్ మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లోని 21జిల్లాల్లో సంపూర్ణ సేవలు అందించిన ఆర్టీటీ సంస్థపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపులకు దిగడం దారుణమన్నారు. పేద ప్రజలకు విద్య,వైద్యం ఆమడదూరంలో ఉండేదని, జీవించడానికి ఇల్లు లేక,పూరి గుడిసెలో నివసించే వారికి అన్ని తానై ఆదుకున్న ఘనత ఆర్టీటీ సంస్థకే దక్కుతుందన్నారు. ఎఫ్.సిఆర్.ఏ రెన్యువల్ చేయించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాత్ర మొదటిది కావాలన్నారు. కార్యక్రమంలో మేయర్ వసీం మాట్లాడుతూ.. ఆర్టీటీ సంస్థకు విదేశీ నిధులు రాకుండా ఆపేస్తూ అకౌంట్లు సీజ్ చేయడం చూస్తుంటే పథకం ప్రకారం జరుగుతున్న కుట్రగా అర్థమవుతోం దన్నారు. అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సాకే హరి మాట్లాడుతూ పేదరిక రూపురేఖలను మార్చడమే ఆర్టీటీ లక్ష్యమన్నారు. అలాగే మహిళలు, దివ్యాంగులకు ఎనలేని సేవలు అందిస్తూ అభివృద్ధి పరుస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపిందన్నారు. మాల మహానాడు నాయ కులు ఓబులేసు మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి,క్రీడలు, వ్యవసాయం ఒకటేమిటి సామాజిక రంగాల్లో ముందు వరుసలో ఆర్డిటి నిలిచిందన్నారు. సమతా సైనిక దళ్ జిల్లా అధ్యక్షులు సుగామంచి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆర్టీటీ ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ చేసేంత వరకు దశలవారీగా వివిధ రకాల పోరాటాలు చేస్తామన్నారు. తరిమెల రాజు కళాకారుల బృందం ఆర్టీటీ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ సేవలను కీర్తిస్తూ పాడిన పాటలు దీక్ష శిబిరాన్ని ఆలోచింపజేసేలా ఆకట్టుకున్నాయి.కాగా రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలియ జేయడానికి జెడ్పీ వైస్ చైర్పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ, డిప్యూటీ మేయర్ కొగటం విజయ భాస్కర్ రెడ్డి, చామలూరు రాజగోపాల్, పూర్వపు ఆర్టీటీ ఉద్యోగులు గోవిందప్ప, శివశంకర్, లేప్రసి సంఘం రామకృష్ణారెడ్డి,మాజీ జడ్పీటీసీ రామచంద్ర, జై భీమ్ సేన బికేఎస్. ఆనంద్, హరినాథ్ రెడ్డి, జై భీమ్ రామాంజినేయులు, ఆశ్రయ కృష్ణారెడ్డి, చంద్ర చెర్ల హరి, మల్లేపల్లి నారాయణ, పవన్, వరకూటి కాటమయ్య, ఉరుముల రాము, పూసల మధు,శేషు, రాజేష్, వసంత కుమార్, సాకే గోవర్ధన్, రామక్రిష్ణ, రాకెట్ల సూర్య నారాయణ,సాకే శ్రీదేవి,పాల్గొన్నారు.



## మహిళలను ఆర్థికంగా నిలబెట్టే కుట్టు మిషన్ స్కీమ్‌పై వైసీపీ ఆరోపణలు తగదు..

- తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న
- నాడు మహిళల తాళిబొట్లు తెంపి నేడు స్కాం అంటూ ఆరోపణలు
- అవినీతి పార్టీకి అంతా అవినీతిలాగే కన్పిస్తుంది



**అనంతపురం, మే 7 మనం న్యూస్ :** కూటమి ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా,సొంతకాళ్లపై నిలబడ్డాలనే ఉద్దేశ్యంతో కుట్టుమిషన్ నేర్పించి, ఉచితంగా కుట్టుమిషన్ అందజేసే కార్యక్రమంపై ఆరోపణలు చేయడం తగదని తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న అన్నారు. బుధవారం జిల్లా టిడిపి పార్టీ ఆఫీస్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ అవినీతి పార్టీ వైసీపీ అని, ఆ పార్టీకి ప్రజలకు ఉపయోగ పడే స్కీమ్ లపై అవాస్తవాలను తమ నాయకులతో ప్రచారం చేయించి, ఉనికి చాటుకునే ప్రయత్నం చేయడం దుర్మార్గం అన్నారు.రాష్ట్రంలో లక్ష మంది మహిళలకు మంచి చేయాలని మంచి ప్రభుత్వం చేస్తుంటే వైసీపీ పార్టీ వారి కళ్లలో కారం చల్లినట్లున్నదని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మహిళా సాధికారతకు కృషి చేస్తున్నా రన్నారు. ఎఫ్.ఆర్.ఎస్ నమోదు చేసి 75 శాతం హాజరు కాబడిన మహిళలకు మాత్రమే ఉచిత కుట్టుమిషన్ అందజేయడం జరుగుతున్నదని తెలిపారు. ఇందులో ఎక్కడా కూడా అవినీతికి ఆస్కారం లేదని,వైసిపి నాయకులు మంచిని ఓర్వలేక పోవడం చూస్తుంటే జాలేస్తోందన్నారు. గత వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బీసీ కార్పొరేషన్ లో ఒక్క రూపాయి కూడా ఇచ్చిన పాపాన లేదు సబ్సిడీలు అంటే తెలియకుండా అయిన పరిస్థితి నాసిరకం మద్యం అమ్మి ప్రజలు రక్తం తాగి ఆరోజు వేల కోట్ల రూపాయలు సంపాదించు కున్నప్పుడు వైసిపి బీసీ నాయకులు ఇప్పుడు మాట్లాడుతున్న వైసీపీ నాయకులు బీసీల మీద ఉక్కుపాదంతో అణగ తొక్కినప్పుడు ఏమైనారు నాసరికం మద్యం అమ్మి, మహిళల తాళిబొట్లను తెంపి, నేడు నీతులు మాట్లాడటం సరికాదన్నారు. బీసీ మంత్రి సవిత మహిళల ఆర్థిక అభివృద్ధిపై చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని కొనియాడారు. దాదాపుగా బీసీలు బడుగు బలహీన వర్గాలకు మైనార్టీలకు సబ్సిడీలు ద్వారా పది నెలల్లోనే 8000 కోట్ల రూపాయలు అందించడమైనదితెలుగుదేశంప్రభుత్వం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్1000మందికిపైగాశిక్షణ,ఉచిత కుట్టుమిషన్లను అందించేందుకు చొరవచూపడం అభినందనీయం అన్నారు.పేద, మధ్యతరగతి మహిళలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు భరోసానిస్తుం దన్నారు.వైసిపి పార్టీ పనైపోయిందని అన్నారు.

# ధర్మవరంలో ఘనంగా వాసవి జయంతి వేడుకలు



**ధర్మవరం మే 07 మనం న్యూస్ :** ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి వేడుకలను బుధవారం పట్టణంలో ఆర్యవైశ్య సంఘం, వాటి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాసవి జయంతి వేడుకల్లో భాగంగా ఉదయం స్థానిక పాండురంగ స్వామి దేవాలయం నుంచి ఆర్యవైశ్య మహిళలు ప్రధాన కళశాలతో స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయం వరకు ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కోడూరు చంద్రశేఖర్ శర్మ, నారాయణ మూర్తిల ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవ, గణపతి పూజ, నవగ్రహారాధన, పంచామృతాభిషేకం, వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఉత్సవ విగ్రహానికి పాలాభిషేకం తదితర కార్యక్రమాలు జరిగాయి. సాయంకాలం వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో స్థానిక ఆర్యవైశ్య కొత్త సత్రంలో ఉయ్యాలోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరు రమణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లంపల్లి సుదర్శన్ గుప్త, దేవాలయ కమిటీ చైర్మన్ పిన్ను ప్రసాద్, కార్యదర్శి తబ్జుల్ శ్రీనివాసులు, పి ఆర్ ఓ గ్రంధే శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ అంబటి బద్రీనాథ్, సభ్యులు ప్రసాద్, హరి, షేగు మురళి, వాసవి మహిళ మండలి అధ్యక్షురాలు పొలమదరూపరాగిణి,కార్యదర్శినల్లపేటమంజుసం యుక్త, కోశాధికారికాకుమాని కళ్యాణి, ఆర్యవైశ్య సంఘంవాటిఅనుబంధసంఘాలసభ్యులు పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబు పర్యటన కోసం అన్ని ఏర్పాట్లు వేగవంతంగా చేపట్టాలి

## చరిత్రలో లేని విధంగా శరవేగంగా హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు చేస్తున్నాం - రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**అనంతపురం, మే 07 మనం న్యూస్ ప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన కోసం అన్ని ఏర్పాట్లు వేగవంతంగా చేపట్టాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు. ఈ నెల 9న జరుగబోవు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్ద ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్, హెచ్ఎన్ఎస్-ఎస్ కాలువ వెడల్పు పనులు, గ్రామ సభకు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ లతో కలిసి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హంద్రీనీవా కాలువ వెడల్పు చేసే పనులన్నింటిని పరిశీలించడానికి ఈనెల శుక్రవారం వజ్రకరూరు మండలం కొనకొండ్ల - ఛాయపురం మధ్యనున్న కెనాల్ ప్రాంతాన్ని సందర్శించనున్నారన్నారు. కాలువ వెడల్పు పనులు ఎంత మేరకు జరిగింది, పనుల పూర్తికి ఇంకా ఎన్ని రోజులు పడుతుంది అనేదానిపై సమీక్ష నిర్వహించనున్నారన్నారు.. ఇప్పటికే దాదాపు 60 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. పనులు త్వరిత గతిన పూర్తి కావాలని ముఖ్యమంత్రి పదేపదే చెప్తున్నారని, జూలై 10వ తేదీ డెడ్ లైన్ పెట్టారన్నారు. పదవ తేదీ లోగా పనులు పూర్తి కావాలన్నారు. ఇది చరిత్రలో ఏ ప్రభుత్వంలోనూ జరగని పనులని, గతంలో ఎందరో ముఖ్యమంత్రులు వచ్చి ఎప్పుడో బడ్జెట్ పెట్టి ఆ తర్వాత శంకుస్థాపనలు పెట్టి అనంతరం ఎప్పటికో పనులు ప్రారంభించేవారన్నారు. ఇక్కడ హంద్రీనీవా కాలువకు బడ్జెట్‌లో కేటాయింపులు చేసిన వారంలోనే పనులు ప్రారంభమయ్యాయన్నారు. కేవలం 75 రోజుల్లోనే ఇప్పుడున్న నీటికి రెట్టింపు సామర్థ్యాన్ని తీసుకువచ్చేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనులను వేగవంతం చేశారన్నారు. అది తమ ముఖ్యమంత్రికి ఉన్న చిత్తశుద్ధియని అన్నారు. గతంలో 2019కి మునుపు ఉరవకొండలో జగన్ మోహన్ రెడ్డి జలదీక్ష పేరు పెట్టి అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో హంద్రీనీవా ఆయకట్టును పూర్తి చేస్తానని మాట చెప్పారన్నారు. అయితే గత ఐదేళ్లలో గంపమన్ను కూడా తీయలేదన్నారు. తమ కూటమి ప్రభుత్వం వచ్చాకనే పనులు జరుగుతున్నాయన్నారు. చరిత్రలో లేని విధంగా శరవేగంగా పనులు చేస్తున్నామన్నారు. వారు చేయలేని పనులను చిత్తశుద్ధితో, బాధ్యతగా చేస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రెస్ మీట్ లు పెట్టి పనులు చేయడం లేదని, ఏదో జరిగిపోతోందని చెబుతున్నారని, ఉరవకొండలో డ్రైనేజీలను తవ్వి రాయలసీమ ప్రాజెక్టుల గురించి వారు మాట్లాడితే బాగుంటుందన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో తాగునీరు, సాగునీరు తమ పార్టీ హయాంలోనే తీసుకురావడం జరిగిందన్నారు. తాము పనులు చేయాలను కుంటున్నామని, అందుకు సలహాలు ఇవ్వాలన్నారు. జిల్లాకు సాగునీరు పెంచడానికి ఏమైనా అవకాశం ఉందా అనేది ఆలోచిస్తున్నామన్నారు. చరిత్రలో లేని విధంగా ఆరు పంపులను 12 పంపులు వాడే రకంగా పనులు చేయాలను కుంటున్నామని, దానిని అభినందించాలని, లేకపోతే నిశ్శబ్దంగా ఉండాలన్నారు. ప్రజలే మమ్మల్ని అభినందిస్తారన్నారు. ప్రధానంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రాయలసీమ ప్రాంతంపై ఉన్న ప్రత్యేక శ్రద్ధతో ఇంతకుముందు చరిత్రలో లేనటువంటి బడ్జెట్ కేటాయింపులు చేశారన్నారు. పోలవరం తర్వాత ఎక్కువ నిధులు కేటాయించింది హంద్రీనీవాకేనన్నారు. కేవలం కేటాయింపులు పెట్టుకోలేదని, పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పేమెంట్లు కూడా మొదలు పెడతామన్నారు. కాలువ వెడల్పు పనులను చిత్తశుద్ధితో పూర్తి చేస్తామన్నారు. జిల్లా ప్రజల రుణం తీర్చుకు నేందుకు తమ శాసనసభ్యులు, తాను, రాష్ట్ర ముఖ్యమంత్రి అందరూ ప్రయత్నం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఓఎంసి కేసులో సుప్రీంకోర్టు తీర్పుకు సంబంధించి తమకు వ్యక్తుల పట్ల ద్వేషం లేదని, ప్రజలకు సంబంధించిన ఆస్తులు దోపిడీ జరిగాయని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోజు మొట్ట మొదటిసారి అసెంబ్లీలో మాట్లాడి పోరాటం చేశారన్నారు. వ్యవస్థల్ని కాపాడాలని, వ్యవస్థలను మేలుకొల్పాలని తాము పోరాటం చేశామన్నారు. ఆలస్యం అవుతుందే మోగాని న్యాయం తప్పకుండా జరుగుతుందన్నారు. సత్యమేవ జయతే అనేది ఏదైతే ఉంటుందో అది సత్యం ఇవాళ జయించిందన్నారు. ప్రజలకు ఉపయోగ పడేటువంటివి కొందరు రాజకీయ నాయకుల చేతులలోకి పోయినందుకే ఆరోజు తెలుగుదేశం పార్టీ పోరాటం చేసిందన్నారు. ఆ పోరాటంలో నిజాయితీ ఇవాళ స్పష్టంగా అర్థమైందన్నారు. న్యాయ వ్యవస్థలో మొట్ట మొదటిసారి తీర్పు రావడం తాము చేసిన పోరాటానికి ఫలితం వచ్చినట్లుగానే తాము భావిస్తామన్నారు. అంతకుమునుపు హెలిప్యాడ్, హంద్రీనీవా కాలువ వెడల్పు పనుల ప్రదేశాలు, సభా వేదిక ప్రదేశాన్ని పరిశీలించి ఏర్పాట్లపై మంత్రి ఆరా తీశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, సిఎంఓ కార్యాలయం అధికారులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తదితరులు పాల్గొన్నారు.



# చమన్‌కు నివాళులర్పించిన పరిటాల శ్రీరామ్



**చెన్నేకొత్తపల్లి ,మే 7 మనంన్యూస్ :** బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ ,కీర్తిశేషులు చమన్ సాబ్ వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. చమన్ సాబ్ కుమారుడు డాక్టర్ ఉమర్ ముక్తియార్ ఆధ్వర్యంలో తన స్వగ్రామం రామగిరి మండలం, ఆర్ కొత్తపల్లి గ్రామంలో చమన్ సాబ్ ఘాట్ కు ఘన నివాళి అర్పించడం జరిగింది. స్వగ్రామం లోని ఘాట్ వద్ద పరిటాల శ్రీరామ్ చమన్ సాబ్ అభిమానుల మధ్య జోహార్ చమన్ సాబ్ అంటూ నినాదాలు చేశారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ... మా చిన్నాన్న అయినటువంటి కీర్తిశేషులు చమన్ సాబ్ మృతి చెంది ఏడు సంవత్సరాలు అయింది అంటే నమ్మశక్యంగా లేదని అన్నారు. ఇప్పటికీ ఆయన మా మధ్యనే తిరుగుతూ ఉన్నట్టు మాకు అనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పరిటాల రవీంద్ర ,చమన్ సాబ్ లు పేద ,బడుగు ,బలహీన వర్గాలలో చెరగని ముద్ర వేసుకున్నారని. అయితే మేము ఏమి చేస్తాము తెలియదు కానీ వారిపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని ,అభిమానాన్ని ఏనాటికి వమ్ము చేయమని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ తెలియజేశారు. డాక్టర్ ఉమర్ ముక్తియార్ మాట్లాడుతూ మా నాన్న చమన్ సాబ్ చనిపోయి ఏడు సంవత్సరాలు గడచిన నేటికీ ఆయన అభిమానుల్లో ఆయనను చూసుకుంటున్నామని కానీ ప్రజా జీవితంలో ఎనలేని సేవలందించి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయి ముద్ర వేసుకున్న చమన్ సాబ్ ను మా తండ్రి అనడం కంటే పేద ప్రజల ఆశాజ్యోతి అనుకుంటామని. ఆయన మాకు నేర్పిన నీతి మేము ఎల్లప్పుడూ మరువలేమని అది దృష్టిలో ఉంచుకొని ఎల్లప్పుడు అభిమానులు టిడిపి కార్యకర్తలు నడుమ అందుబాటులో ఉండి వారి అడుగుజాడల్లో నడుస్తామని ఉమర్ తెలిపారు.

# ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు తరలిరండి : గుత్తా హరి పిలుపు



**అనంతపురము, మే 7 మనంన్యూస్ :** శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో మే 10, 11 తేదీల్లో ఏలూరులో జరిగే ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు తరలిరావాలని శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఉపాధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరి సర్వోత్తమ నాయుడు పిలుపునిచ్చారు. కార్యక్రమ కన్వీనర్, జాతీయ ప్రధానకార్యదర్శి డాక్టర్ తేలి పార్థసారథి ఆధ్వర్యంలో ఏలూరు లోని శ్రీమహాలక్ష్మి గోపాలస్వామి కళ్యాణమండపంలో ఘనంగా ఏర్పాట్లు సాగాయన్నారు. అంతర్జాతీయ సమన్వయకర్త, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి ఆర్గనైజర్ గా, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం కో కన్వీనర్ గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. వర్తమాన కవులు, కళాకారులు, రచయితలను ప్రోత్సహించే ఉద్దేశంతో అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో నిరంతర సాహితీ క్రతువు కొనసాగిస్తున్నామన్నారు. ఏలూరులో రెండు రోజులపాటు ప్రపంచ స్థాయిలో తెలుగు సాహితీ సంబరాల్లో ప్రపంచ కవితోత్సవం, తెలుగు సాహిత్య సదస్సు, చర్చాగోష్టి, రంగస్థలం ప్రదర్శనలు, పలు రకాల సంప్రదాయ కళా ప్రదర్శనలు, జానపదం కూచిపూడి, భరతనాట్యం తదితర సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. అమ్మకు వందనం పేరిట పలువురు మహిళా మూర్తులకు మాతృదేవోభవ, ఐడియల్ మదర్ అవార్డులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. పలువురు భాషావేత్తలు, ప్రముఖ కవులు, రచయితలు, కళాకారులకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు వివరించారు. తెలుగు భాష, సాహిత్యం, కళలు, సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణలో భాగంగా ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రెండు వేల మందికి పైగా ప్రతినిధులు నమోదు చేసుకున్నారని, పాల్గొన్న వారందరికీ జ్ఞాపిక, శాలువా, ప్రశంసా పత్రం, పూలదండతో ఘనంగా సత్కరించనున్నట్లు చెప్పారు. ఉదయం, రాత్రి అల్పాహారం, మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఇదొక సాహిత్య చారిత్రక ఘట్టమని, ప్రపంచ సాహిత్య చరిత్రలో వరుసగా శ్రీశ్రీ కళావేదిక చేస్తున్న నాలుగో వరల్డ్ రికార్డు కార్యక్రమంగా నిలుస్తుందన్నారు. సాహిత్యం వ్యాపారం కాకూడదనే ఉద్దేశంతో, ప్రతిభ ఉండి ప్రోత్సాహం లేని వారందరినీ గుర్తించి ప్రోత్సహించాలనే లక్ష్యంతో శ్రీశ్రీ కళావేదిక పనిచేస్తున్నదన్నారు. ఇప్పటివరకు 147 జాతీయ శతాధిక సమ్మేళనాలు, సాహిత్య సదస్సులు, కళారంగ ప్రదర్శనలు నిర్వహించామన్నారు. ఏలూరులో జరిగే 148వ కార్యక్రమం నాలుగో ప్రపంచ రికార్డు కార్యక్రమంలో నిలుస్తుందని గుత్తా హరి వివరించారు.

# అంబికా దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**అనంతపురం మే 7మనంన్యూస్ :** అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబిక లక్ష్మీనారాయణ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం అనంతపురం పట్టణంలో ఆయన అభిమానులు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యంగా పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ ముందు మంజునాథ( టీం అంబిక) ఆధ్వ ర్యంలో పెద్ద ఎత్తున అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఎంపీ అంబికా లక్ష్మీనారా యణ వారి శ్రీమతి శ్యామల దేవి గారు ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో, భగ వంతుని ఆశీర్వాదంతోఆనందంగా ఉండాలని అభిమానులు, శ్రేయోభిలాషిలు, మిత్రులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు అనేకమంది వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మంజునాథ, సత్యారామ్, ఎస్ పి శివ , లవ కుమార్, వెంకటేశ్వర రెడ్డి, సాయినాథ్ , పురుషోత్తం, తపోవనం సురేష్, హరీష్ , బుక్కరాయ సముద్రం బి టెక్ శ్రీనివాసులు, మిద్దెల చంద్ర, చక్రి, షిరిడి సాయి సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ఉగ్రవాదులపై కఠిన చర్యలు అవసరమే: కాలవ

**రాయదుర్గం మే 7 మనంన్యూస్ :** అమాయక ప్రజలను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదుల పట్ల భారత సైన్యం తీసుకుంటున్న కఠిన చర్యలకు దేశం యావత్తు మద్దతుగా నిలుస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఈమేరకు బుధవారం ఆయన ఒక పత్రిక ప్రకటనను విడుదల చేశారు. పాకిస్థాన్ లోని ఉగ్ర స్థావరాలపై దాడులు చేసి భారత్ దీటైన జవాబు చెప్పిందన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను అంతమొందించడంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎలాంటి చర్యలు తీసుకున్నా వాటిని అందరూ ఆమోదించాలన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని కాలవ శ్రీనివాసులు సూచించారు.